

# సూర్య

www.suryaa.com

శుక్రవారం /16 మే / 2025 /పేజీలు 03

ఆదిలాబాద్

మంచిర్యాల

నిర్మల్ - కొమరం భీం ఆసిఫాబాద్




పరిధాన్యం కొనుగోలు

## ప్రక్రియ వేగవంతం చేయాలి

❖ నిబంధనల ప్రకారం రైతుల నుండి వరి ధాన్యం కొనుగోలు ❖ మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్

❖ జిల్లా కలెక్టర్ కుమార్ దీపన్

**మంచిర్యాల(భీమారం)సూర్య మేజర్ న్యూస్ :**

ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా వరిధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని జైపూర్ మండల కేంద్రం, భీమారం మండలం పోలంపల్లి, కాచిపల్లిలలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. సన్నరకం పర్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల అదనపు బోనస్ అందించడం జరుగుతుందని,వరి ధాన్యం విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులుకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా త్రాగునీరు, నీడ, ఓ.ఆర్.ఎస్. సౌకర్యాలు కల్పించడం తోపాటు అవసరమైన గోనె సంచులు, టార్పాలిన్లను సమకూర్చడం. జరుగుతుందని తెలిపారు.

మిగితా..2లో

తప్పించుకున్న దొంగను

## పట్టుకున్న పోలీసులు

**లక్షెట్టిపేట, మే 15, సూర్య మేజర్ న్యూస్:**

పట్టణంలో గత రెండురోజుల క్రితం నస్పూర్ పోలీస్ స్టేషన్లో దొంగతనం కేసులో అరెస్ట్ అయి రిమాండ్ కు తరలిస్తున్న సమయంలో పరారు అయిన రాంమల్లే గజానంద్ అనే దొంగను పట్టుకొని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరచడం జరిగిందని ఎస్ఐ గోపతి సురేష్ తెలిపారు. ఎస్సై తెలిపిన ప్రకారం నిందితుడు మావల మండలానికి చెందినవాడు. చెడు వ్యసనాలకు బానిసై దొంగతనాలు చేస్తూ నస్పూర్ పోలీసులకు పట్టుబడగా అక్కడి పోలీసులు కేసు నమోదు చేసి రెండు రోజుల క్రితం లక్షెట్టిపేట జైలుకు తీసుకురాగా పోలీసుల నుండి తప్పించుకొని పారిపోయాడు. నిందితున్ని గురించి గాలిస్తుండగా గురువారం లక్షెట్టిపేట బస్టాండ్ సమీపంలో ఎస్సై గోపతి సురేష్, సిబ్బంది కలిసి పట్టుకొని అరెస్టు చేసి రిమాండుకు తరలించడం జరిగిందని తెలిపారు.




రెవెన్యూ రికార్డులు

## పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

రెవెన్యూ రికార్డులను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మండలాల్లో పెండింగ్‌లో ఉన్న భూసమస్యలపై వివరాలు తెలుసుకున్నారు. భూ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను తక్షణమే పరిశీలించి, అవసరమైతే క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. అటవీశాఖతో ఉన్న భూ వివాదాలపై రెవెన్యూ, అటవీశాఖల అధికారులు కలిసి సర్వే చేసి సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రతి మండలానికి సంబంధించిన భూముల వివరాలతో సమగ్ర ప్రొఫైల్ తయారు చేయాలని, ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.



భూభారతి చట్టాన్ని పైలట్ ప్రాజెక్టుగా అమలు చేస్తున్న కుంటాల మండలంలో ప్రస్తుతం ఉన్న భూ సమస్యల పరిష్కార దశలను కలెక్టర్ అధికారులతో చర్చించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ కోమల్ రెడ్డి, తహసిల్దార్లు, రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణ

## అందరి బాధ్యత

- ప్రమాదాలు జరిగే ప్రాంతాలు (బ్లాక్ స్పాట్) లను గుర్తించాలి- సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,మే 15, సూర్య మేజర్ న్యూస్**

రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత అని, ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలు ఖచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ కుమార్




దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో డి.సి.పి. ఎ. భాస్కర్, జిల్లా అటవీ అధికారి శివ్ అశిష్ సింగ్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్ రావు, హరికృష్ణలతో కలిసి పోలీసు, రవాణా,రోడ్లు–భవనాలు,పంచాయతీరాజ్,జాతీయ రహదారుల సంస్థ అధికారులు,మున్సిపల్ కమీషనర్లు, రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ( మిగితా..2లో )

## భూ భారతి” తో


భూ సమస్యలకు పరిష్కారం...!!!

- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన కొత్త పథకం
- ధరణి పోర్టల్ లోని లోపాలకు పరిష్కారం-భూమికి సంబంధించిన వివాదాల నివారణ - భూ రికార్డుల ఆధునికీకరణ




**తిర్యాణి ,సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ ప్రభుత్వం యొక్క నూతన భూమి రికార్డుల పథకం.రైతుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన కొత్త పథకం భూభారతి. ఇది భూమి రికార్డులను ఆధునికీకరించి,భూమికి సంబంధించిన వివాదాలను తగ్గించడం, భూమికి సంబంధించిన సమాచారాన్ని పారదర్శకంగా అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. భూ భారతి” తో భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ప్రభుత్వం తెలుపుతుంది. భూభారతి ముఖ్య ఉద్దేశం గతంలో ఉన్న ధరణి పోర్టల్ లో అనేక లోపాలు ఉన్నాయని గుర్తించిన ప్రభుత్వం, వాటిని సరిచేయడానికి




భూభారతిని ప్రవేశపెట్టింది.భూమికి సంబంధించిన వివాదాలు రైతులను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నాయి. భూభారతి ద్వారా ఈ వివాదాలను తగ్గించడం లక్ష్యం దిశగా అడుగులు వేస్తుంది. భూమికి సంబంధించిన సమాచారం ప్రజలందరికీ అందుబాటులో ఉండేలా చేయడం... పాత పద్ధతుల్లో ఉన్న భూమి రికార్డులను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నవీకరించడం చేస్తుంది.

### భూభారతి యొక్క ప్రధాన లక్షణాలు..

సర్వే ద్వారా భూమికి సంబంధించిన సమస్యలను పరిష్కరించడం ద్వారా శాశ్వత పరిష్కారం లభిస్తుంది.భూ హక్కులకు శాశ్వత రక్షణగా వుండి భూ హక్కులను శాశ్వతంగా కాపాడటం జరుగుతుంది.

భూమి పరిష్కరించడం.

వివాదాలను త్వరితగతిన


భూమికి సంబంధించిన సమాచారాన్ని పారదర్శకంగా అందించడం.ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ప భూమి రికార్డులను నిర్వహించడం.

### భూభారతి ఎలా పని చేస్తుంది?

భూభారతి పోర్టల్ ద్వారా ప్రజలు తమ భూమికిసంబంధించిన సమాచారాన్ని తాము తెలుసుకోవచ్చు. ఈ పోర్టల్‌లో భూమికి సంబంధించిన అన్ని రకాల సమాచారం అందుబాటులో ఉంటుంది. రైతులు తను భూమికి సంబంధించిన సమాచారాన్ని తాము తెలుసుకోవచ్చు. భూమికి సంబంధించిన వివాదాలను త్వరితగతిన పరిష్కరించుకోవచ్చు. భూమి రికార్డులను ఆధునికీకరించడం ద్వారా ప్రభుత్వం భూమికి సంబంధించిన విధానాలను మరింత సమర్ధవంతంగా అమలు చేయగలదు. ప్రజలందరికీ భూమికి సంబంధించిన సమాచారం అందుబాటులో ఉండేలా చేయడం ముఖ్య ఉద్దేశం. ఈ పథకం ద్వారా భూమికి సంబంధించిన వివాదాలను తగ్గించి, భూమికి సంబంధించిన సమాచారాన్ని పారదర్శకంగా అందించడం జరుగుతుంది.

### జూన్ 2 నుండి తిర్యాణి మండలంలో అమల్లోకి భూభారతి

- తాసిల్దార్ సూర్యప్రకాష్



జూన్ 2 నుండి భూభారతి మండలంలో అమల్లోకి రానున్నట్లు తాసిల్దార్ సూర్యప్రకాష్ తెలిపారు. భూభారతి ద్వారా రైతులకు మేలు కలుగుతుందని ప్రభుత్వం దీనిపై దృష్టి సారించినట్లు తెలిపారు. ప్రభుత్వ నుంచి ఆదేశాలు వచ్చిన తర్వాత ప్రతి గ్రామంలో గ్రామ సభతో పాటు రెవెన్యూ సదస్సులు నిర్వహించి. రైతుల సమస్యలను రికార్డ్ చేసి కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్తాం తిర్యాని తహసిల్దార్ సూర్యప్రకాష్

సూర్య www.suryaa.com



## పరిధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి

### - నిబంధనల ప్రకారం రైతుల నుండి వరి ధాన్యం కొనుగోలు - మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్

### - జిల్లా కలెక్టర్ సుమార్ దీపన్

మొదటి పేజీ తరువాయి...

ఈ క్రమంలో రైతుల వద్ద నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో దాస్యం విక్రయించిన రైతులకు రసీదు జారీ చేయాలని, రైతులు, ధాన్యం వివరాలను ట్యాబ్లో నమోదు చేసి సంబంధిత రైతుల ఖాతాలలో నగదు జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. భీమారం మండలం కానిపల్లిలోని ప్రభుత్వ పాఠశాలలో నెల్లపల్లి గ్రామానికి సంబంధించిన ఏర్పాటు చేసిన భూభారతి రెవిన్యూ సదస్సును ప్రత్యేక తహసిల్దార్ కృష్ణతో కలిసి సందర్శించి దరఖాస్తు ప్రక్రియను పరిశీలించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టం ద్వారా భూసమస్యలను పరిష్కరించడం జరుగుతుందని, ఇందులో భాగంగా భీమారం మండలాన్ని పైలెట్ మండలంగా ఎంపిక చేసి భూసమస్యల సంబంధిత దరఖాస్తులను స్వీకరించి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 20వ తేదీ వరకు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఆర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించి పరిష్కారించేందుకు కృషి చేస్తామని, గ్రామ సధకు 2 రోజుల ముందే గ్రామాలలో ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం నిర్వహిస్తామని



తెలిపారు. నూతన చట్టంలో రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం కల్పించడం జరిగిందని, రిజిస్ట్రేషన్, ముటేషన్ చేసేందుకు ముందు భూముల వివరాలు పూర్తి స్థాయిలో సర్వే చేసి, మ్యాప్ తయారు చేయడం జరుగుతుందని, పెండింగ్ సాడా బైనామా దరఖాస్తులను పరిష్కరించడం జరుగుతుందని, వారసత్వంగా వచ్చిన భూములకు విరాసత్ చేసే ముందు నిర్ణీత కాలంలో సమగ్ర విచారణ చేయడం, సంబంధిత వారసులకు నోటీసులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తుతో పాటు రిజిస్టర్డ్ దస్తావేజులు, రెవెన్యూ రికార్డులు జతపరిచినట్లయితే పరిష్కరించేందుకు మరింత అవకాశం ఉంటుందని తెలిపారు. గ్రామస్థాయిలోని సమస్యలపై పూర్తి స్థాయిలో దృష్టిని కేంద్రీకరించి పరిష్కరించే దిశగా చర్యలు చేపడతామని, రైతులకు పట్టాభూమి, లావుని పట్టా, ఇతర రకాల భూములకు సంబంధించిన సమస్యలపై ప్రభుత్వ ఆదేశాలు, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపాను. భీమారం మండల తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ సదానందం, ప్రత్యేక తహశిల్దార్ మల్లిఖార్జున్లతో కలిసి భూభారతి రెవెన్యూ సదస్సుల దరఖాస్తులు పక్రియను పరిశీలించి అధికారులు పలు సూచనలు చేశారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి మధుసూదన్తో కలిసి సందర్శించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాబితాను పారదర్శకంగా రూపొందించాలని, అర్హత గల వారి వివరాలు మాత్రమే జాబితాలో ఉండేలా అధికారులు పర్యవేక్షించాలని, ప్రభుత్వం ఉద్దేశ్యం ప్రకారం అర్హత గల నిరుపేద లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని తెలిపారు. మండల పరిధిలోని గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని, ప్రతి ఇంటి నుండి ప్రతి రోజు చెత్త సేకరణ నిరంతరాయంగా నిర్వహించాలని తెలిపారు. ప్రజలకు ఎలాంటి త్రాగునీటి ఇబ్బందులు లేకుండా మిషన్ భగీరథ పథకంలో నల్లా కనెక్షన్ల ద్వారా త్రాగునీటిని అందించాలని, నల్లా కనెక్షన్లు లేని ప్రాంతాలకు నీటి బ్యాంకులు,చేతి పంపులు, ఇతర ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నీరు సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిరుద్యోగ యువత ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకంలో దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ వేగవంతం చేయాలని, అర్హులకు లబ్ది చేకూరే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఉపాధిహామీ పథకం క్రింద చేపట్టిన అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని,ఉపాధి కూలీలకు పని ప్రదేశాలలో అవసరమైన త్రాగునీరు, నీడ,ఓ.ఆర్.ఎస్.సౌకర్యాలు కల్పించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత

### - ప్రమాదాలు జరిగే ప్రాంతాలు (బ్లాక్ స్పాట్) లను గుర్తించాలి - సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మొదటి పేజీ తరువాయి...

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రహదారులపై ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, ప్రమాదాలు జరిగే ప్రాంతాలు (బ్లాక్ స్పాట్) లను గుర్తించి వాహనదారులకు తెలిసే విధంగా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు తెలుసుకొని ఉండాలని, మూలమలుపులు, వేగనిరోధకాలు, వేగ పరిమితి, యూ- టర్న్, ఇతర సూచికలను ఏర్పాటు చేసి వాహనదారుల రక్షణకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.



రహదారుల మరమ్మత్తులు జరిగే ప్రాంతాలలో సూచిక బోర్డులు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రమాదాల నియంత్రణలో భాగంగా విస్తృతస్థాయి తనిఖీలు చేపట్టి డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారు, ఇతర వాహనచోదకులు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలోని బోయపల్లి రోడ్ నుండి తాండూర్ వరకు, బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రి నుండి హనుమాన్ విగ్రహం వరకు, నస్పూర్లోని కృష్ణకాలనీ నుండి దొరగారిపల్లె వరకు సర్వీస్ రోడ్లు నిర్మించాలని, లక్షెట్టిపేటలోని ఆంధ్రబోర్ నుండి ఉత్కూర్ చౌరస్తా వరకు, కోటపల్లి మండలంలో, జన్నారం మండలంలో చింతగూడ, పొనకల్, బస్టాండ్ ప్రాంతాలలో, ఇందారం ఫ్లైఓవర్ బ్రిడ్జి నుండి ప్రమాదాల నివారణలో భాగంగా లైటింగ్, సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. మంచిర్యాల పట్టణంలోని ఐ.బి. చౌరస్తా నుండి మేదరివాడ, టి.టి.డి. కళ్యాణమండపం, రైల్వేస్టేషన్, లక్ష్మిటాకీస్ చౌరస్తాలలో సిగ్నల్స్, రేడియమ్స్ ఏర్పాటు చేయాలని, వారానికి ఒకరోజు వాహనాల విస్తృత తనిఖీలు చేపట్టాలని, జిల్లాలోని ప్రతి వైన్స్, బార్-రెస్టారెంట్ల వద్ద పార్కింగ్ స్థలము ఉండేలా చర్యలు తీసుకోవాలని, మార్కెట్ ఏరియాలో వాహనాలు నిలిపేందుకు పార్కింగ్ స్థలం ఏర్పాటు చేయాలని తెలిపారు. జిల్లాలో అవసరం ఉన్న ప్రాంతాలను గుర్తించి వాహనాల వేగ నియంత్రణ, సూచిక బోర్డులు, రేడియమ్స్, లైటింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, ఈ క్రమంలో అవసరమైన అటవీ అనుమతులు పొందాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతితో భూ సమస్యలు పరిష్కారం..

### - జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, మే 15, సూర్య మేజర్ న్యూస్ :**

భూ భారతితో భూమి సమస్యలకు పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు.భోరజ్ మండలలోని రాంపూర్ టి , ఫౌజాపూర్ గ్రామాలలో గురువారం భూ భారతి రెవెన్యు సదస్సులో పాల్గొని దరఖాస్తులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రెవెన్యూ గ్రామసభల ద్వారా ఆర్జీలను స్వీకరించి నూతన చట్టం ప్రకారం భూ సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.భోరజ్ పైలెట్ మండలంగా ఎంపికైన నేపథ్యం లో మండలాల్లోని గ్రామాలను రోజువారీగా దరఖాస్తులను స్వీకరిస్తున్నామన్నారు.భూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు, ప్రజలు ఈ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని , రాష్ట్ర వ్యాప్తంగా భూ భారతి చట్టం అమలులో భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భూ సమస్యలు ఉన్నవారు రెవెన్యూ సదస్సులో పాల్గొనాలని, దరఖాస్తులు స్వీకరించి నూతన చట్టం ప్రభుత్వ ఆదేశాల ప్రకారం భూ సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు,గతంలో ప్రజలు తహసీల్దార్,ఆర్డీఓ లేదా కలెక్టర్ కార్యాలయాలకు వెళ్లాల్సి వచ్చేదని, కానీ ఇప్పుడు అధికారులు స్వయంగా తమ తమ గ్రామాలకే వచ్చి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్నామని అన్నారు.రెవెన్యూ అధికారులు, సిబ్బందితో కలెక్టర్ సమావేశమై భూ భారతి దరఖాస్తుల పరిశీలన, విచారణ అంశాలపై మార్గనిర్దేశం చేశారు క్షేత్రస్థాయి విచారణలో జాప్యానికి తావులేవులేకుండా, రెవెన్యూ బృందాలు సమన్వయంతో పని చేస్తూ నిర్ణీత గడువులోపు దరఖాస్తుల పరిశీలన, విచారణలు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.రెవెన్యు సదస్సులో ఆర్డిఓ వినోద్ కుమార్, తహసీల్దార్లు రాజేశ్వరి, నలంద ప్రియ , రెవెన్యు సిబ్బంది,రైతులు, గ్రామస్తులు, తదితరులు రైతులు పాల్గొన్నారు.




## వడదెబ్బతో మహిళా వ్యక్తి మృతి

**చింతలమానేపల్లి, మే 14, సూర్య మేజర్ న్యూస్ :**

మండలం అంబగట్ట గ్రామానికి చెందిన బండి విమల అనే మహిళ ఈనెల10న తునికాకు సేకరణకు వెళ్లగా ఎండ తీవ్రత ఎక్కువ ఉండటంతో వడదెబ్బ తగిలి మృతి చెందిందటంతో ఇట్టి విషయాన్ని బుధవారం మృతురాలి కుమారుడు బండి కొండయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఇస్లావత్ నరేష్ తెలిపారు.

## గంజాయి అమ్ముతున్న వ్యక్తి పట్టివేత

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**

ఖానాపూర్ పట్టణంలోని బస్ స్టాండ్లో ఒక వ్యక్తి గంజాయి అమ్ముతున్నాడు అనే విషయం తెలుసుకున్న పట్టణ ఎస్సై రాహుల్ గైక్వాడ్ , తన సింబందితో కలిసి బస్ స్టాండ్ ప్రాంతానికి వెళ్లి చూడగా , పోలీసులను చూసిన వ్యక్తి తన సంచితో కలిసి పరుగెత్తసాగాడు. వెంటనే పసిగట్టిన పోలీసులు వ్యక్తిని పట్టుకుని, 1.2 కిలోల కెన్నబిస్ ( గంజాయిని ) స్వాధీనం చేసుకున్నారు. ఇది సుమారుగా 50,000 వరకు ఉంటుందని అంచనా వేశారు. పట్టుబడిన వ్యక్తి షేక్ సలీం అను అతను మెట్పల్లి లో గంజాయి కొని ఖానాపూర్ లో అమ్మడానికి వచ్చాడని పోలీసులు అన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పదోన్నతితో బాధ్యతలు మరింత అధికమవుతాయి

### - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్.

**ఆదిలాబాద్, మే 15, సూర్య మేజర్ న్యూస్ :** పదోన్నతితో బాధ్యతలు మరింత అధికమవుతాయని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు.గురువారం పోలీసు కార్యాలయం లో ఏఆర్ కానిస్టేబుల్ నుండి హెడ్ కానిస్టేబుల్ పదోన్నతి పొందుతున్న 7 గురు అధికారులను ఆహ్వానించి భుజాలకు పదోన్నతి చిహ్నాన్ని అలంకరించి అభినందనలు తెలిపారు. పదోన్నతి పొందిన వారిలో ఎన్ కిషన్ రావు, ఎం అశోక్, జే దుదిరామ్, ఆర్ గోవింద్, ఎల్ దినేష్, ఎన్ అరవింద్, ఆర్ రామారావు ఉన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి బి సురేందర్ రావు, సీసీ కొండరాజు, పోలీస్ అ సో ని యే ం ష న్ అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు సిబ్బంది త ది త ం ల ం పాల్గొన్నారు.




## జన్నారం బీట్ ఆఫీసర్ సస్పెన్షన్ డిఆర్ఓ కు మెమో జారి

**జన్నారం, మే 15, సూర్య మేజర్ న్యూస్ :**

కవ్వాల్ టైగర్ జోన్ పరిధిలో గల జన్నారం బీట్ ఆఫీసర్ శ్రీనివాస్ ను విధుల్లో నిర్లక్ష్యం వహించారని అభియోగంతో మంచిర్యాల ఎఫ్డిపిటి శాంతారామ్ ఆదేశాల మేరకు మంచిర్యాల డిఎఫ్ఓ శివ ఆసీస్ సింగ్ సస్పెన్షన్ చేస్తూ బుధవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. అదేవిధంగా డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ తిరుపతికి మేమో జారీ చేశారు. జన్నారం బీట్ లోని గడ్డం గూడా శివారులో గల 308 కంపార్ట్మెంట్లో కొందరు గిరిజనులు అక్రమంగా గుడిసెలు వేసుకుని గత కొంతకాలంగా నివాసం ఉంటున్నారు. పై అధికారుల ఆదేశాల మేరకు కొన్ని రోజుల క్రితం అటవీ అధికారులు పోలీసులు కలిసి అక్రమంగా గిరిజనులు వేసుకున్న గుడిసెలను మూకుమ్మడిగా వెళ్లి తొలగించిన విషయం విధితమే. ఇటీవలే పలువురు గిరిజనులు గుడిసెలను మళ్ళీ వేసుకొని నివాసం ఉంటున్నారని సమాచారం మేరకు ఆ ప్రాంతాన్ని మంచిర్యాల ఎఫ్డిపిటి శాంతారామ్ బుధవారం మధ్యాహ్నం సందర్శించారు. అక్కడ గుడిసెలు ఉండటాన్ని చూసి స్థానిక సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెనువెంటనే శాంతారామ్ బీట్ ఆఫీసర్ శ్రీనివాస్ ను సస్పెన్షన్ చేసి డిఆర్ఓ తిరుపతికి మెమో జారీ చేయాలని మంచిర్యాల డిఆర్వో శివ ఆసీస్ సింగ్ ను ఆదేశించగా వెంటనే వారిని సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు స్థానిక రేంజ్ ఆఫీసర్ సుష్మారావు తెలిపారు.



# సమ్మెను విజయవంతం చేద్దాం: సిఐటియు

**కాగజ్నగర్, మే 15, సూర్య మేజర్ న్యూస్:** కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని మే 20న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేద్దాం. సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు వెలిశాల క్రిష్ణమాచారి కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా దహేగాం మండల కేంద్రంలో బస్టాండు సమీప పాఠశాలలోని సిఐటియు మండల ఉపాధ్యక్షులు శోభ అధ్యక్షతన సిఐటియు మండల కమిటి సమావేశం గురువారం నిర్వహించడం జరిగింది. అనంతరం సమ్మె పోస్టర్లు విడుదల చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు వెలిశాల క్రిష్ణమాచారి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ నాయకత్వంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక ప్రజా వ్యతిరేక విధానాలపై ఈ నెల 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు కార్మిక వర్గం, రైతాంగం, ఉపాధిహామీ పథకం, సంఘటిత, అసంఘటిత, కార్మికులు పెద్ద ఎత్తున సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వర్గ హక్కులు కాలరాస్తుందని, వ్యవసాయ రంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టిందని, ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసి పేదల పొట్టలు కొడుతుందని ఆయన విమర్శించారు. ధరలు, నిరుద్యోగం ఎన్నడూ లేనంతగా పెరిగి ప్రజల కొనుగోలు శక్తి తీవ్రంగా పడిపోయి ప్రజలు ఇబ్బందులు పడుతుంటే మోడీ ప్రభుత్వానికి దున్నపోతు మీద వర్షం పడ్డట్లు ఉందని విమర్శించారు. దేశంలో 77 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో ప్రజల రెక్కల కష్టంతో పెరిగి పెద్దదైన ప్రభుత్వ రంగ సంస్థలని, గనులు, భూములు, ఓడరేవులు, స్వదేశీ, విదేశీ, సహజ వనరులన్నిటిని బడా పెట్టుబడుదారులకు కారు చౌకగా అమ్ముతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మతం పేరుతో ప్రజల మధ్య విద్వేష రాజకీయాలు చేస్తూ




సమస్యలను పక్కదోవ పట్టిస్తూ కాలం గడుపుతుందని ఎద్దేవ చేశారు. ఈ విధానాలను ప్రతిఘటించడం కోసమే కార్మిక వర్గం, రైతాంగం 145 కోట్ల ప్రజల ప్రయోజనాల కోసం జరుగుతున్న ఈ పోరాటంలో రైతాంగం కార్మిక వర్గం ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో. తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ మండల అధ్యక్షులు ఎల్కరి పార్వతీ, ఉపాధ్యక్షులు శ్రీలత, విమల, పద్మా, తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు మహేశ్వరి, శ్రీలత, మమత, రజిత, తెలంగాణ గ్రామ పంచాయితీ వర్కర్స్ యూనియన్ మండల నాయకులు వెంకటేశం, రాజన్న, అంగన్వాడి టీచర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల నాయకులు మమత పాల్గొన్నారు.

# ఒకే కులం ఒకే సంఘంగా ఐఖ్యతవుదాం

- గ్రామ గ్రామాణా మున్నూరు కాపు సంఘాలు ఏర్పాటు
- అగష్టు 30, 31న అమేరికాలో మున్నూ కాపు మహా సభ
- తెలంగాణా మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్య

**నస్పూర్, మే 15, సూర్య మేజర్ న్యూస్:** తెలంగాణాలో అత్యధిక మంది ఉన్న మున్నూరు కాపులు ఒకే కులం.. ఒకే సంఘంగా ఐఖ్యతవుదామని తెలంగాణా మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ బోరిగం రాజారాంలు పేర్కొన్నారు. గురువారం నస్పూర్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమవేశంలో వారు మాట్లాడారు. తెలంగాణా వ్యాప్తంగా 12 వేల గ్రామాలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు, జిల్లా కమిటీలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. సంఘంలో సబ్యులుగా ఉన్న వారు ప్రజాస్వామ్య పద్దతిలో ఓటింగ్ ద్వారా కమిటీలను ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం జణగణనలో కుల గణనను చేపట్టాలని డిమండ్ చేశారు. బీసీల్లో అత్యదిక మంది ఉన్న మున్నూరు కాపులను ప్రభుత్వం తక్కువగా చూపించిందని ఆరోపించారు. బీసీల్లో 18 శాతంగ మొదటి స్థానంలో ఉన్న తమను 5వ స్థానంలో చూపారని ఆరోపించారు. తెలంగాణాలో 40 లక్షల మంది మున్నూరు కాపులున్నారని చెప్పారు. కేంద్రం కుల గణనకు నిర్ణయించడం హర్షనీయమన్నారు. మున్నూరు కాపులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి 500 కోట్లు కేటాయించలని డిమాండ్ చేశారు. ప్రోత్సాహక రుణాలు ఇవావలన్నారు. మున్నూరు కపు ఆత్మగౌరవ భవనం నిర్మానానికి 10 కోట్లు కేటాయించాలన్నారు. తెలంగాణా క్యాబినెట్లో మున్నూరు కాపులకు మంత్రి పదవి ఇవ్వాలని కోరారు. జనాబా ప్రాతిపదికన తమకు వాటా అన్ని రంగాల్లో కల్పించలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా తెలంగాణా మున్నూరు కాపులకు పటేల్గా గెజిట్ విడుదల చేయాలన్నారు. అనంతరం




ఆమేరికాలో ఆగష్టు 30, 31న నిర్వహించే గ్లోబల్ మున్నూ కాపు సభ వాల్ పోస్టర్ను విడుదల చేశారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న మున్నూరు కాపులు ఈ మహా సభలో కలుసుకోనున్నారని చెప్పారు. ప్రతీ ఒక్కరు కుల సంఘంలో భాగస్వాములు కావాలని కోరరు. ఈ సమావేశంలో మున్నూరు కాపు సంఘం మంచిర్యాల నియోజక వర్గం అధ్యక్షుడు పల్లె భూమేష్, జిల్లా గౌరవ అధ్యక్షుడు గొంగల్ల శంకర్, కన్వీనర్ ఆకుల సత్తన్న, జిల్లా అధికార ప్రతినిధి భాస్కర్ల రాజేశం, నస్పూర్ మండల సమన్వయ కమిటి సబ్యులు మైదం రామకృష్ణ, గుడాల మల్లేష్, రాళ్ళబండి రాజన్న, పూదరి కుమార్, చెన్నూర్ నియోజక వర్గం ఇంచార్జి బోరిగం వెంకటేశం, నాయకులు బొడ్డు చిన్నయ్య, సమ్మయ్య, విశాల్, కర్నె శ్రీనివాస్ పల్గొన్నారు.

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెతో కేంద్రానికి గుణపాఠం చెప్పాలి

**శ్రీరాంపూర్, మే 15, సూర్య మేజర్ న్యూస్:** మే 20 న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను సింగరేణి కార్మికులు సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని సింగరేణి కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో గురువారం రోజున ఆర్కే 6, ఎస్ఆర్పి 1 గనులలో గేటు మీటింగు సమావేశాలలో ముఖ్య అతిథులుగా హాజరైన కార్మిక సంఘాల జేఏసీ నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, స్వాతంత్ర పూర్వ నుండి ప్రాణ త్యాగాలు చేసి కార్మికుల హక్కులకై సాధించుకున్న 44చట్టాలను 4 లేబర్ కోడ్లుగా విభజించి కార్మికులను కేవలం పని యంత్రాలుగా మార్చి కట్టు బానిసలా చేసే ప్రయత్నాలను కేంద్ర ప్రభుత్వం చేస్తుందన్నారు. 8 గంటల పని దినాలను 12 గంటల పని దినాలుగా మార్చడానికి, దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసి ప్రైవేటు పెట్టుబడిదారులకు రెడ్ కార్పెట్టేసి స్వాగతం పలుకుతుందన్నారు. ఈ చట్టాల ద్వారా జాతీయ సంపద అయిన బొగ్గు గనులను కూడా ప్రైవేటీకరణ చేయడానికి మరియు బ్యాంకింగ్, రవాణా సంస్థ తదితర ప్రభుత్వ సంస్థలను ప్రైవేటుపరం చేసేలా ఈ చట్టాలు ఉన్నాయన్నారు. భవిష్యత్తులో కార్మికుల మనుగడ కొనసాగాలంటే కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తీసుకు వస్తున్న 4 లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని, కార్మిక వర్గమంతా కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొడుతూ మే 20న జరిగే సార్వత్రిక సమ్మెలో సింగరేణి కార్మిక వర్గం అంతా స్వచ్ఛందంగా సమ్మెలో పాల్గొని సమ్మెను విజయవంతం చేయడం ద్వారా కేంద్ర ప్రభుత్వానికి చెంపపెట్టుగా ఉండాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కందికట్ల వీరభద్రయ్య, ముష్కి సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎస్ కే బాజీ సైదా, సహాయ కార్యదర్శి మోత్కూరి కొమురయ్య, ఐఎన్టీయూసీ కేంద్ర ఉపాధ్యక్షులు జట్టి శంకర్రావు, కలవేన కుమారస్వామి, గరిగేస్వామి, తిరుపతి రాజు, సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి, బాలాజీ, చంద్రశేఖర్, టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు పెట్టం లక్ష్మణ్, పొగాకు రమేష్ తదితరులు పాల్గొన్నారు




# ట్రాన్స్ఫార్మర్ వల్ల పొంచి ఉన్న ప్రమాదం

**కాగజ్ నగర్ ,మే 15, సూర్య మేజర్ న్యూస్:** కొమురం భీంఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని పోలీసు స్టేషన్ సమీపంలో ప్రధాన రోడ్డు పై విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ప్రమాదకరంగా ఉంది. విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేసిన పిల్లర్ పక్కకు జరడం తో ట్రాన్స్ ఫార్మర్ రోడ్డు వైపు ఒరగడం జరిగింది. ఈ ప్రధాన రోడ్డు నిత్యం వాహనదారులు, ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. రోడ్డు వైపు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఒరిగి ఉండడంతో ఏ క్షణంలోనైనా ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



# తప్పుడు సమాచారం ఇచ్చిన తహసిల్దార్ పై ఫిర్యాదు!

**కాగజ్నగర్ ,మే 15 , సూర్య మేజర్ న్యూస్:**

కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలంలోని తాసిల్దార్ ఆఫీస్ లో విధులు నిర్వహిస్తున్న పుష్పలత తహసిల్దార్ (ఆర్టిఐ) దరఖాస్తుదారునికి తప్పుడు సమాచారం పంపించినారు? అ సంపూర్తిగా సమాచారం ఇచ్చిన అ ధికారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని సమాచార హక్కు చట్టం (2005) సెక్షన్ (19)(1) ప్రకారం కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ కార్యాలయం లో అప్పిల్ పెట్టుకున్న దరఖాస్తుదారుడు పై అధికారుల స్పందన ఏవిధంగా ఉంటదో వేచి చూడాలి అని చర్చించుకుంటున్న ప్రజలు.

# మహిళాల చట్టాలపై సమ్మర్ క్యాంపు

## జిల్లా ప్రైమరీ స్కూల్ టీచర్స్ కు షీ టీమ్ సేవల గూర్చి వివరిస్తున్న బృందం

**ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్:** ఆసిఫాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గర్ల్స్ హై స్కూల్లో జిల్లా ప్రైమరీ స్కూల్ టీచర్స్ కు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, పోక్సో/ సైబర్ నేరాలు, నూతన చట్టాలు, ఐ సి (ఇంటర్నల్ కమిటీ) గురించి, మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని, మహిళల భద్రత మా ముఖ్య బాద్యత అని అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. స్కూల్ కివచ్చేపిల్లల ప్రవర్తన గమనిస్తూ ఉండాలని సూచించారు. సహా ఉపాధ్యాయులు ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తించిన వెంటనే షీ టీం గాని ఐ సి టీం ని సంప్రదించాలని అన్నారు. ఆసిఫాబాద్ సబ్ డివిజన్ షీటీమ్ నెంబర్ 8712670564 నెంబర్కు ఫోన్ చేసి సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమం లో ఆసిఫాబాద్ షీటీమ్ బృందం మహిళ కానిస్టేబుల్స్ స్వప్న, రజిని, స్వప్న, కానిస్టేబుల్ దినేష్, హెడ్ మాస్టర్ శ్రీలత పాల్గొన్నారు.

